స్వాతి అనిల్ అవార్డ్ పొందిన నవల

# స్త్రీపర్వం



సింహప్రసాద్

# స్త్రీపర్వం

## సింహ ప్రసాద్

### నవల

**శ్రీశ్రీ ప్రచురణలు**
401, మయూరి ఎస్టేట్స్, ఎమ్.ఐ.జి -II-650
కె.పి.హెచ్.బి. కాలనీ, హైదరాబాద్-**500 085.**
ఫోన్ : 040-23157608, 9849061668

**Sthreeparvam (Novel)**
By Simhaprasad
e-mail : simhaprasad9@ gmail.com

© **రచయిత**

**ప్రథమ ముద్రణ : మే 2015**

**ముఖచిత్రం :** అక్బర్

**ISBN : 978-81-929755-10-4**

**వెల : ₹ 120/-**

**డి.టి.పి : శ్రీ భువనేశ్వరి**

**ప్రింటర్స్ : కర్షక్ ప్రింటర్స్**
విద్యానగర్, హైదరాబాద్
ఫోన్ : 9866661478

**ప్రచురణ సంఖ్య : 21**

**ప్రతులకు : Sri Sri Prachuranalu**
**401, Mayuri Estates,**
**M.I.G. II/650,**
**K.P.H.B., Hyderabad - 500085.**
**Cell : 9849061668**
మరియు
**అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు**
**www.kinige.com**

స్వాతి



# 2013 అనిల్ అవార్డ్

సాహితీ ప్రపంచంలో ప్రఖ్యాతిచెందిన విశిష్టమైన విశేషత కలిగిన నవలలుగా అనిల్ అవార్డు నవలలు తెలుగు పాఠకలోకానికే గర్వకారణంగా భాసిస్తున్నాయ్. అటువంటి అనిల్ అవార్డు నవలల పోటీని ప్రతి ఏటా నిర్వహిస్తూ, ఉత్తమోత్తమమైన ఓ అనర్ఘరత్నాన్ని సాహితీలోకానికి కానుకగా అందిస్తున్నాం. అనిల్ అవార్డు రచయిత కావడం రచయిత(త్రు)లు ఓ వరంగా భావిస్తారు. ఈ ఏటి నవలా సాహితీపర్వంలో సింహప్రసాద్ నవల 'స్త్రీపర్వం' అనిల్ అవార్డ్ నవలగా ఎంపికయ్యింది.

# స్త్రీపర్వం

## సింహప్రసాద్

---

ఈ అవార్డ్ కింద ₹ 25,000

నగదు బహుమతిని రచయితకి పంపడం జరిగింది. అవార్డుగ్రహీతకు అభినందనలు.

సాధారణ ప్రచురణకు అంగీకరించిన నవలల గురించి ఆ యా రచయిత(త్రు)లకు వ్యక్తిగతంగా రాయడం జరిగింది.
ఈ పోటీలో పాల్గొని విజయవంతంచేసిన రచయిత(త్రు)లందరికీ కృతజ్ఞతలు. ఎడిటర్

# రచయిత పరిచయం

**సింహప్రసాద్** పేరుతో రచనలు చేసే వీరి పూర్తి పేరు చెలంకూరి వరహ నరసింహ ప్రసాద్. ప.గో.జిల్లాలోని మల్లవరం గ్రామంలో 1952లో జన్మించారు.

1973లో తొలికథ స్వాతిలో ప్రచురింపబడింది. ఇంతదాకా 277 కథలూ 54 నవలలూ ప్రచురింపబడినవి.

**45 కథలకు** బహుమతులు పొందారు.

కూలిబతుకు, పుడమి తల్లికి పురుటి నొప్పులు, స్వేచ్ఛా ప్రస్థానం నవలలకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌసింగ్ వారి నవలల పోటీలోనూ; అసురగణం, నైవేద్యం, స్త్రీపర్వం నవలలకు స్వాతి అనిల్ అవార్డు పోటీలోనూ; మిస్ స్వర్ణహంస, నువ్వోసగం నేనోసగం, అభి నవలలకు స్వాతి వారపత్రిక సీరియల్ నవలల పోటీల్లోనూ; 'డబ్బు' నవలకు ఆంధ్రజ్యోతి, 'ఆడబొమ్మ' నవలకు జ్యోతి మాసపత్రిక పోటీల్లోనూ – మొత్తం **11 నవలలకు** బహుమతులందు కున్నారు.

కొన్ని కవితలకూ నాటికలకూ సైతం బహుమతులందుకున్నారు.

19 నవలలు సీరియళ్ళుగా ప్రచురింపబడినాయి.

'వేళ్ళు', 'బోన్సాయ్ మనుషులు', 'బ్రహ్మానందలహరి' (హాస్యకథలు), 'విశ్వమానవుడు' (బహుమతి కథలు), 'సింహప్రసాద్ కథలు', 'జో అచ్యుతానంద జోజో ముకుంద', 'వటపత్రశాయి' (బహుమతి కథలు), స్త్రీకారం – 8 కథా సంపుటాలు వెలువడ్డాయి.

సుమారు 25 కథలు కన్నడ, తమిళ, హిందీ భాషల్లోకి అనువదింపబడినవి. ఒక నవల కన్నడంలోకి, 'వివాహవేదం' ఇంగ్లీషులోకీ అనువదింపబడుతున్నాయి.

తి.తి.దే ఆర్థికసాయంతో ప్రచురించిన హిందూ వివాహ విజ్ఞాన సర్వస్వం **'వివాహవేదం'** గ్రంథానికి 2010లో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారి సాహితీ పురస్కారం లభించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఉగాది పురస్కారం (2015), విశ్వసాహితి–త్యాగరాయగాన సభ వారి ఉగాది పురస్కారం, ఆంధ్ర సారస్వత సమితి (మచిలీపట్నం) వారి సాహిత్య ప్రతిభా పురస్కారం (నవలా విభాగంలో) లభించాయి.

పి.హెచ్‌డి. నిమిత్తం వీరి నవలలపై ఒకరు, బహుమతి కథలపై మరొకరు పరిశోధన చేస్తున్నారు.

ఇండియన్ బ్యాంక్‌లో సీనియర్ మేనేజర్‌గా పని చేస్తూ 2001లో స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.

ప్రస్తుతం హైదరాబాద్, కెపిహెచ్‌బీలోని 'శ్రీశ్రీ అకాడమి' డైరెక్టర్‌గా, 'శ్రీశ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ' ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# స్త్రీపర్వం

'**మౌ**నంగానే ఎదగమనీ.....'

రింగ్ టోన్ వింటూనే సెల్ వంక చూశాడు జయంత్.

మన్విత ఫోటో కన్పించింది. మరుక్షణం అతడి ముఖంలోకి పండు వెన్నెల గబగబా పాకి వచ్చింది.

"హాయ్ మన్వితా! నేను గుర్తు రావటం నా అదృష్టం" కాల్ తీసుకుంటూ అన్నాడు.

"అసలు మరచిపోతే కదా గుర్తు రావటానికి....."

"థాంక్యూ..." పొంగిపోయాడు.

"నాకో చిన్న సాయం కావాలి జయంత్....."

"అలా అడగొద్దు. ఆజ్ఞాపించు, చేసేస్తాను. ఎవర్ రెడీ నీ..... కోసం...!"

"ఐ నో ఇట్. ఈ రోజు రాత్రి పదకొండున్నరకి రాగలవా?"

"ఏదైనా విశేషమా...?"

"రేపు నా బర్త్ డే"

"ఓ. విష్యూ మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ టుమారో..."

కిలకిలా నవ్వింది. నాలిక్కరుచుకున్నాడు.

"ఇట్సాల్ రైట్. వస్తావుగా?"

"రాకుండా ఎలా ఉండగలను? పదకొండూ ముప్పై నిమిషాలకి నీ గుమ్మం ముందు హాజర్"

నవ్వుతూ 'బై' చెప్పింది.

జయంత్ నరనరాల్లో ఆనందం ప్రవహించసాగింది. అమూల్యమైనదేదో చేజిక్కినంత సంబరంగా వుంది అతనికి.

'నో డౌట్. మన్విత నాదే. సిర్ఫ్‌మైన్...!' రెండు పిడికిళ్ళూ బిగించుకుంటూ అనుకున్నాడు.

ఇద్దరి మధ్యా స్నేహం చాన్నాళ్ళ నుంచి కొనసాగుతోంది. ఈ మధ్య దాన్ని ప్రేమగా మలచుకున్నాడు జయంత్. మన్విత దృష్టిలోనూ మార్పు వచ్చిందో లేదో తెలీదు గాని వచ్చే వుంటుందని విశ్వసిస్తున్నాడు.

పెళ్లి చేసుకుందామని ప్రపోజ్ చెయ్యడానికి నిర్ణయించుకుని సమయం కోసం నిరీక్షిస్తున్నాడు. ఆమె ఎలా రిసీవ్ చేసుకుంటుందో ఎలా ప్రతిస్పందిస్తుందో నన్న అనుమానం పీకుతోంది. అంచేతే వేగంగా ముందుకడుగెయ్య లేకపోతున్నాడు.

'బర్త్‌డే సందర్భంగా అర్థరాత్రి రమ్మని ప్రత్యేకంగా పిలిచిందీ అంటే తనని ప్రేమిస్తోందన్న మాటే!' అనుకున్నాడు.

ఆ ఊహకి అతడి మనస్సంద్రంలోని కెరటాలు నింగిలోని చందమామని అందుకోడానికి ఎగసి పడ్డాయి.

'యాహూః!'

చిన్నగా అరిచాననుకున్నాడు. కానీ ఆఫీసు యావత్తూ తుళ్ళిపడింది.

సుమారు ఇరవై జతల కళ్ళు అతడి వంక తిరిగాయి.

"క్యా హొూగయా భాయ్" ఓ సర్దార్జీ అడిగాడు.

సిగ్గు పడిపోయాడు. "నథింగ్ నథింగ్....."

"దట్ మీన్స్ సమథింగ్ ఈజ్ దేర్..." ఓ కొలీగ్ భుజాలు ష్రగ్ చేస్తూ అంది.

"లవ్ బగ్ కుట్టి వుంటుంది. పూర్ ఫెలో!" నిట్టూర్చాడో మాజీ ప్రేమికుడు.

మొహాన్ని కంప్యూటర్లో దాచేసుకున్నాడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ జయంత్.

మెదడు మాత్రం 'మన్వితని నిలువునా సర్ప్రయిజ్ చెయ్యాలి. ఏం గిఫ్ట్ తీసుకెళ్తే బావుంటుందబ్బా' అని చకచకా ఆలోచిస్తోంది.

సరిగ్గా రాత్రి పదకొండున్నరకి మయూరి అపార్ట్‌మెంట్స్ గేటు ముందు బైక్‌ని పార్క్ చేసి కాలింగ్ బెల్ నొక్కాడు జయంత్.

కళ్ళు నలుపుకుంటూ వచ్చాడు వాచ్‌మేన్.

"401.."

ఈ సమయంలో ఏవిటన్నట్టు చూశాడు. అతడి చేతిలో ఉన్న పెద్ద బొకేని చూసి బుర్ర గోక్కున్నాడు. క్షణకాలం సంశయించాడు. పిమ్మట గేటు తాళం తీశాడు.

'ఏ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లోనో ఉండకుండా ప్రత్యేకంగా ఫ్లాట్‌ని – అదీ టూ బెడ్‌రూం పోర్షన్ని రెంట్‌కు తీసుకుని ఎందుకు ఉంటోందో!' అనుకుంటూ లిఫ్ట్‌లో పైకెళ్ళాడు.

అతడి అడుగుల శబ్దం విన్నదో ఏమో కాలింగ్ బెల్ మీద చెయ్యి వేయబోతోంటే తలుపు తీసింది.

"వెల్కమ్..."

బొకే ఇవ్వబోయే వాచీ చూసుకుని ఆగి, "హాయ్" అని పలకరించాడు.

"నీకు చాలా శ్రమ ఇచ్చాను"

"ఇట్స్ మై ప్లెజర్..."

చిత్రంగా చూసింది. తడబడ్డాడు.

లోపలెవ్వర్లేరు. తనొక్కడ్నీ పిలిచిందని గ్రహించేసరికి అతళ్ళో ఉత్సాహానందాలు పరవళ్ళు తొక్కాయి.

హాలులో వున్న పాకెట్లని చూస్తూ "థాంక్యూ" అన్నాడు.

"ఎందుకు?"

"ఈ బహుమతులన్నీ నాకే కదా" జోక్ చేశాడు.

"ఆశించే స్థితిలో నువ్వున్నావనుకోను"

"సరదాకన్నాను గాని ఇవేమిటి?"

"కూర్చో చెబుతా....." లోపలి కెళ్ళింది మన్విత.

ఇంటిని పరిశీలిస్తూ కూర్చున్నాడు జయంత్.

హాలు, ఫొటోలు, పెయింటింగ్సు, షో కేస్‌లోని రకరకాల బొమ్మలు..... తీర్చి దిద్దినట్టుగా ఎంతో కళాత్మకంగా ఉంది.

'మన్విత అందర్లాంటి అమ్మాయి కాదు. తన అభిరుచులూ అభిలాషలూ వేరు. భలే భిన్నంగా వుంటాయి. ఇలాంటి అమ్మాయి తోడు లభిస్తే జీవితం రసవంతమూ రంగుల మయమూ అయి తీరుతుంది!' అనుకున్నాడు.

గడియారం శబ్దం చేసింది.

మన్వితని పిలిచి బొకే ఇచ్చి "ఇలాంటి పుట్టిన రోజులు ఇంకా ఎన్నో ఎన్నో

చేసుకోవాలి. నీ జీవితం ఫలపుష్ప భరితం కావాలి" అన్నాడు.

ఆమె పెద్దగా సంతోషపడలేదు. "థాంక్యూ" అంది పొడిగా.

"నువ్వేమీ అనుకోకుండా ఒక ఆటోని పిలుచుకొస్తావా?"

ఆశ్చర్యంగా చూశాడు.

ఉత్తర క్షణాన తలాడించి బయటి కెళ్తోంటే "ఆటో అతన్నీ వాచ్‌మేన్‌నీ పైకి పిల్చుకురా. ఇవన్నీ ఆటోకెక్కించాలి" అందామె పాకెట్లు చూపుతూ.

మరి అరగంటకి పాకెట్లని ఆటోలో లోడ్ చేశారు. దాన్లో కూర్చోడానికి మరి జాగా లేదు.

"నీ బైక్ స్టార్ట్ చెయ్..." జయంత్‌తో అంది.

నిర్మానుష్యంగా వున్నాయి రోడ్లు. అప్పుడప్పుడూ ఒకటీ అరా వాహనాలు దూసుకెళ్తున్నాయి. ముందు బైక్ వెళ్తోంటే ఆటో అనుసరిస్తోంది.

ఒకచోట ఆపించింది. అయోమయంగా చూశాడు జయంత్.

ఆమె అదేమీ పట్టించుకోకుండా నాలుగు పాకెట్లు తీసుకుని "నువ్వో నాలుగు తీసుకురా జయంత్" అంది.

రోడ్డు ప్రక్కన చలికి ముడుచుకు పోయి చిన్నగా వణకుతూనే నిద్రపోతున్నారు కొందరు.

పాకెట్లు విప్పి వాటిల్లోని కంబళ్ళు బయటికి తీసి ఒక్కొక్కరికీ కప్పసాగింది.

ఆ తర్వాత మరికొంత దూరం వెళ్ళి మరో చోట.... ఇంకో చోట.....

ఆటో ఖాళీయయ్యింది. డబ్బివ్వబోతే పుచ్చుకోలేదు ఆటోవాలా. సలాం చేసి వెళ్ళిపోయాడు.

అపార్ట్‌మెంట్స్ గేటు ప్రక్కన మన్వితని డ్రాప్ చేశాక అన్నాడు "మొత్తం ఇరవై ఐదు. అంటే ఇది నీ ఇరవై అయిదవ పుట్టినరోజు అన్నమాట"

అవునన్నట్టు తలాడించింది.

"బర్త్ డే పేరిట అన్నీ ఉన్న వాళ్ళకే పార్టీలిచ్చే కన్నా ఇలా డబ్బుని సద్వినియోగం చెయ్యడం... చాలా బావుంది. నీ ఆలోచన గ్రేట్. నువ్వు గ్రేట్ ! "

"అంత పొగడాల్సిన అవసరం లేదు. జస్ట్ మాములు మనిషిని. దట్సాల్. డిసెంబరు నెల... అర్ధరాత్రి... నిన్ను పిలిచి చాలా ఇబ్బంది పెట్టాను. అయాం సారీ జయంత్"

"అలా మాట్లాడితే వూరుకోను. నేనేదో పరాయి వాడ్నైనట్టు మాట్లాడతావేంటి. పైగా

ఇలాంటి సత్కార్యంలో పాలుపంచుకోగలిగినందుకు చాలా సంతోషంగా వుంది తెలుసా. ఇది పది మందికీ చెప్పి అందర్నీ ఈ దిశగా మొబిలైజ్ చెయ్యాలని చాలా ఉత్సాహంగా ఉంది”

“నీకు ప్రేరణనిచ్చింది. నాకు చాలా ఆనందంగా వుంది. బై.....”

ఆమె వెళ్ళబోతోంటే పిలిచాడు.

ఆగి ఏవిటన్నట్టు చూసింది.

“ఈ పని తెల్లారేక చేసుండొచ్చు కదా. అర్ధరాత్రి చెయ్యాల్సినంత హర్రీ ఏముంది?”

“తెల్లారేకే మా అమ్మ బతుకు తెల్లారిపోయింది.....!”

ఆమె కళ్ళల్లో కన్నీటి అల భళ్ళున బ్రద్దలైంది.

“వ్వా...ట్...?”

“నా బర్త్‌డే రోజునే మా అమ్మ చనిపోయింది...!”

కన్నీళ్ళ నాపుకుంటూ గబగబా లోపలికెళ్ళి పోయింది మన్విత.

స్థాణువై సానుభూతిగా చూస్తూండి పోయాడు జయంత్!

:: 2 ::

“గచ్చిబౌలి, తెల్లాపూర్ ఏరియాల్లో ఇండిపెండెంట్ విల్లా, మాడ్యులార్ కిచెన్, టేక్ వుడ్ వార్డ్ రోబ్స్, ఖజానా ఫర్నిచర్, స్విఫ్ట్‌కారు, ఫ్యాట్ బ్యాంక్ బ్యాలన్స్..... అదీ నా డ్రీమ్!”

ఇనార్బిట్ మాల్‌లోని రెస్టారెంట్లో పిజ్జా తింటూ తన మిత్రులతో అన్నాడు జయంత్.

“డ్రీమ్ బానే వుంది వాటెబువుట్ డ్రీమ్ గాళ్?” రామరాజు అడిగాడు.

“ఆ డ్రీమ్‌ని రియలైజ్ చేసే గాళ్ కోసమే మనవాడి అన్వేషణ!” అన్నాడు కుమార్.

“మన్విత వెంటపడుతున్నాడుగా. ఆమెకంత సీన్ ఉందనుకోను” నరేంద్ర అన్నాడు జయంత్ వంక సందేహంగా చూస్తూ.

“జాక్‌పాట్ కన్నా నెలనెలా బంగారు గుడ్లు పెట్టే బాతు వెయ్యిరెట్లు బెటర్” మందహాసం చేశాడు జయంత్.

“ఆ రూట్లో వచ్చేవా! కాని మన్విత అదో రకం టైప్. నువ్వామె రూట్లోకెళ్ళాలి తప్ప ఆమె నీ రూట్లోకి చచ్చినా రాదు”

నరేంద్ర మాటలకు చిన్నగా నవ్వి అన్నాడు జయంత్ “మొన్న తన బర్త్‌డేకి అర్థరాత్రివేళ రమ్మని నన్ను ఇన్వైట్ చేసింది తెలుసా?”

“ఈజిట్?” ముగ్గురూ ఒక్కసారే అన్నారు నిలువునా ఆశ్చర్యపోతూ.

కళ్ళెగరేసి “ఇటీజ్”! అన్నాడు.

“వావ్! అయితే పట్టుతేనెని జుర్రేసుకునుంటావ్!”

“అహహ. అలాటిదేం లేదు గాని షీ లవ్స్ మీ. అది కన్ఫర్మ్. మన్విత నా లక్కీ మాస్కెట్. ఆమె ద్వారా  నా డ్రీమ్స్ రియలైజ్ అవడం ఖాయం. ఆమె జీతంతో నానా లోన్సూ కట్టేసినా నా శాలరీ మిగిలి పోతుందోచ్!”

అసూయగా చూశారు. రామరాజు అయితే ఏకంగా నిట్టూర్చేశాడు.

వారి ముఖభావాలు చదివి అన్నాడు. “నేనెప్పుడూ లక్కీ గైనే” ఫోజు కొట్టాడు జయంత్.

* * *

“అబ్బాయ్! ఏం చేస్తున్నావురా” ఫోన్‌లో తండ్రి గొంతు ఖంగుమంది.

“ఇప్పుడే ఆఫీసునుంచొచ్చాను” అన్నాడు జయంత్.

“అడ్డమైన తిరుగుళ్ళూ తిరక్కు.....”

తండ్రి మాటల్ని కట్ చేయడానికి, “అమ్మకెలా వుంది నాన్నా” అనడిగాడు.

“అలాగే వుందిరా. రాణింపు కన్పించట్లేదు. ఏం రోగమో ఏంటో అంతు బట్టడం లేదనుకో...”

“సిటీకి తీసుకురండి అన్ని టెస్టులూ చేయిస్తాను...” ఆదుర్దాపడ్డాడు.

తల్లి ఫోన్ అందుకుని, “సూర్యండాక్టరు మందులిస్తున్నాళ్ళేరా. నీ పెళ్లి చూసేదాకా నాకేం కాదు గాని  నీకు హైదరాబాదు నుంచి రాజాలాంటి సంబంధం వచ్చిందిరా. కోట్ల ఆస్తి ఒక్కతే పిల్ల” అంది సంబరంగా

సడన్‌గా జయంత్ మెదడు మొద్దుబారినట్టు అయిపోయింది.

“అమ్మాయి ఫోటో చూశాంరా. ఒంటినిండా నగల్తో లక్ష్మీదేవిలా మెరిసిపోతోందనుకో. చూస్తే నువ్వూ తలూపేస్తావులే.... మాట్లాడవేంరా అబ్బాయ్”

"అదీ...మరీ....."

"నీళ్ళు నమలటం ఆపి సంగతేంటో తిన్నగా చెప్పు. ప్రేమలో పడ్డావా?" ఫోన్ లాక్కుని అన్నారు తండ్రి భూషణం.

ఆయనలా సూటిగా అడిగేసరికి తబిబ్బు పడ్డాడు జయంత్.

"మరేవిటంటే... ఒకమ్మాయిని ఇష్టపడుతున్నాను....."

"భయపడినంతా అయ్యిందన్న మాట. ఇప్పుడప్పుడే పెళ్లి వద్దని వాయిదా వేసినప్పుడే అనుకున్నాను ఇలాటిదేదో నెత్తి మీదకి తెస్తావని. ఇంతకీ ఆ అమ్మాయిదేవూరు? అమ్మా నాన్నా ఏం చేస్తారు? మరిగంటే మన వాళ్ళేనా?"

"అది తెలీదు....." నసిగాడు.

"ప్రేమించడం మాత్రమే నేర్పాయన్న మాట మీ చదువులు!"

"ఇవాళ రేపు కులమతాల గురించెవరూ పట్టించుకోవటం లేదు నాన్నా"

"వాళ్ళు గొప్పవాళ్ళురా. వాళ్ళకో నమస్కారం. మేం మట్టి పిసుక్కునే వాళ్ళం. మాకన్నీ కావాలి. కులమేంటి వంశమేంటి వెనకేంటి ముందేంటి అన్నీ కావాలి"

"మీరు ఎన్నయినా చెప్పండి. ఆ అమ్మాయి ఒప్పుకోవాలి గాని నేనేం పట్టించుకోను. మీరు చూళ్ళేదు గనుక ఏదేదో అంటున్నారు. చూసి వుంటే ఇలాంటి అమ్మాయి కోడలిగా రావడమే గొప్ప అదృష్టం అంటారు"

"తాను వలచిందే రంభ మునిగిందే గంగ అని చిన్నప్పుడు మేమూ చదువుకున్నాం లేవోయ్"

"మాటలనవసరం. మా పెళ్లికి మీరొప్పుకుంటారా లేదా?" కొడుకు స్వర తీవ్రతకి అదిరిపడలేదు. నిట్టూర్చారంతే.

"గడ్డ మొచ్చిన కొడుకువి. నువ్వు మమ్మల్ని వదులు కోడానికి సిద్ధ పడొచ్చు గాని నిన్నొదులుకోడానికి మేం సిద్ధంగాలేమొరేయ్. కనీ పెంచిన వాళ్ళంరా. నువ్వు బాగుండాలని ఆరాటపడే వాళ్ళం...!" బాధగా అన్నారు భూషణం.

"మన్విత అంటే నాకు చాలా ఇష్టం. మేలిమి బంగారం నాన్నా"

"ఆ అమ్మాయి ఒప్పుకోవాలి. ఆమె తల్లిదండ్రులూ ఒప్పుకోవాలి.....!"

"తల్లీ తండ్రీ లేరు. పెదనాన్న పెంచారు"

"అన్నా తమ్ముళ్ళైనా.....!"

"ఎవరూ లేరు. ఒక్కతే....."

గొంతులో బాధ సుళ్ళు తిరుగుతోంటే అన్నారు "పుట్టిల్లు అనేదే లేదన్న మాట. ఇన్నాళ్లూ బామ్మర్ది లేని సంబంధం చెయ్యనంటూ కూర్చున్నాను. ఇప్పుడేకంగా.....!"

"మన బంధువులు తన బంధువులే కదా నాన్నా....."

"సరేరా. నీ మాటెందుకాదనాలి. ఆ అమ్మాయి సంగతేంటో త్వరగా తేల్చు. ఆమె కాదంటే మేం తెచ్చిన సంబంధం చేసుకోవాలి... సరేనా?"

తండ్రి ఇంత త్వరగా ఒప్పుకుంటారనుకోలేదు జయంత్. ఆశ్చర్యానందాలతో ఊగిపోతూ, "థాంక్యూ నాన్నా..... మీరింత పెద్ద మనస్సు చేసుకుంటారనుకోలేదు" అన్నాడు.

"మేం కురస మనుసులం కాదు. మావి కురస ఆలోచనలూ కాదు. మేం ఏం చేసినా మీరు బాగుండాలనేరా. ఒకే కులమైతే ఆచారాలూ పడికట్లూ ఒకే రకంగా ఉంటాయి కదా ఇబ్బంది పడరని మా ఆశ. అయ్యిందానికీ కానిదానికీ కాలు దువ్వకోటవే గాని సర్దుకుపోడం మీ కుర్రకారుకి తెలీదుకదా. ఇవాళ పెళ్లంటారు. ఇదేంట్రా అంటే మాకన్నీ తెలుసంటారు. రేపు విడాకులంటారు. ఇదేంట్రా అంటే మా దారులు కలవలేదంటారు. నాలుగు రాళ్ళు సంపాదించే సరికి మీ అంత మొనగాళ్ళు భూమ్మీద లేరనుకుంటారు....."

"మిమ్మల్ని నొప్పించి వుంటే క్షమించండి నాన్నా"

"అదేం మాటరా. మనసులోని మాట బయట పెట్టావు. మా మీద నమ్మకం ఉండ బట్టేకదా మాతో చెప్పేవు. నీ సంతోషానికి మేమెందుకు మోకాలొడ్డుతాంరా పిచ్చి సన్నాసీ. ఇంతకీ ఆ అమ్మాయితో ఎప్పుడు మాట్లాడతావూ?"

"రేపు... రేపే మాట్లాడతాను నాన్నా"

"ఆ పని చెయ్యి. ముసుగులో గుద్దులాట వద్దు. చేసేదేదో ధైర్యంగా చెయ్యాలి. మాటకి కట్టు బడుండాలి. మా గురించేం ఇదవ్వమాకు. నీ వెనకే ఉంటాం.నీకు అండగా నిలుస్తాం. సరేనా?" అన్నారు భూషణం.

కళ్ళు చెమ్మ గిల్లగా తలాడిస్తూ ఫోన్ పెట్టేశాడు జయంత్.

:: 3 ::

"హాయ్ మన్వితా!....."

"హాయ్! నీ గొంతులో ఎక్సైట్‌మెంట్ చిందేస్తోంది, ఏదైనా శుభవార్తా?"

"ఆ... ఆఁ ... గుడ్ న్యూసేలే. మా పేరెంట్స్‌ని కన్విన్స్ చెయ్యగలిగాన్లే ..... నువ్వింకా ఆఫీసులోనే వున్నావా?"

"అహహ. నాటకం చూడ్డానికొచ్చాను"

"వ్వాట్? నాటకమా?" ఆశ్చర్యంతో అరిచాడు జయంత్.

"యస్. ది గ్రేట్ నాటకమే. కావ్యేషు నాటకం రమ్యమ్ అన్నారు!"

ఆమె సమాధానానికి తబ్బిబ్బు పడ్డాడు "నాటకాలు బాగుంటాయిలే. నాటకం ఎవరిదేంటి?"

"ఖాదిర్ ఆలీ బేగ్ థియేటర్ వాళ్ళు గత పదిరోజులుగా నాటకోత్సవాలు నిర్వ హిస్తున్నారు. ఇవాళ లాస్ట్ డే. 'జిస్నే లాహెూర్ నహీఁ దేఖా వో జన్మ్ హీ నహీ' అని హబీబ్ తన్వీర్ నాటకం. నువ్వూ రాకూడదూ?"

"నేనా? అబ్బే... అహ..... కొంచెం అర్జంటు పనుంది..."

"ఓకే దెన్..."

"మన్వితా, జస్ట్ వెయిట్. నీతో కొంచెం మాట్లాడాలి....."

"ఇందాకట్నుంచీ చేస్తోన్నదదే కదా మహానుభావా!"

"అదే కానీ... కొంచెం పెర్సనల్ విషయం..."

"చెప్పు జయంత్"

"ఏం లేదు. విషయమేమిటంటే..... నా గురించి నీ అభిప్రాయం ఏమిటి?"

"దానికోసం ఇంతగా క్రిందా మీదా పడాలా! నైస్ పెర్సన్‌వి. చాలా?"

"నామీదెలాంటి దురభిప్రాయమూ లేదు కదా?"

ఆమె మాట్లాడలేదు. అతడి గుండె వేగం హెచ్చింది.

క్షణాలు నిమిషాలవుతున్నాయి. మౌనం మంచుగడ్డ కరగట్లేదు,

"మన్వితా!"

"యస్సెస్. అదేమీ అర్జంటు విషయం కాదుగా . రేపు మాట్లాడుకుందాం. నాటకం మొదలవుతోంది..." అంది మన్విత.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sthreeparvam**

* * *